sahanamvande.com
epaper.sahanamvande.com

సహానం వందే

హైదరాబాద్ | 30-10-2026 శుక్రవారం | సంపుటి-02 సంచిక : 183 EDITOR: ROHINI



నిమ్స్‌లో వందల కోట్ల అవినీతి

డాక్టర్ల అక్రమాలపై ఏసీబీ పంజా

హైదరాబాద్‌లోని ప్రముఖ నిమ్స్ ఆసుపత్రిలో భారీ అవినీతి అక్రమాలు వెలుగులోకి రావడం తీవ్ర కలకలం రేపుతోంది. నిమ్స్ పరిపాలనా విభాగంతో పాటు ప్రధాన విభాగాల్లో అవినీతి మూలాలు ఏ స్థాయిలో వేళ్లూనుకున్నాయో ఏసీబీ అధికారుల తనిఖీల్లో స్పష్టమవుతోంది. వైద్య సేవలు పొందడానికి వచ్చే పేద, మధ్యతరగతి రోగుల అవసరాలను ఆసరాగా చేసుకుని, అక్కడ జరుగుతున్న అక్రమాలపై ఏసీబీ అధికారులు ఉక్కుపాదం మోపారు.
- సహనం వందే, హైదరాబాద్

- లంచాల భాగోతం బట్టబయలు!
- 100 కోట్ల లక్ష్మీ భాస్కర్ వ్యవహారంతో...
- క్యాంటీన్, మెడికల్ స్టోర్స్‌లో దాడులు
- ఏసీబీ సోదాలు... రికార్డుల స్వాధీనం
- టాప్ 10 కీలక అధికారుల పాత్రపై అనుమానాలు

నిమ్స్ ఆసుపత్రికి చెందిన డాక్టర్ లక్ష్మీ భాస్కర్ వ్యవహారంలో ఏసీబీ అధికారులు తమ సోదాలను మరింత తీవ్రతరం చేశారు. గతంలో 100 కోట్లు అక్రమాలకు పాల్పడినట్లు వచ్చిన ఫిర్యాదులు, సేకరించిన ప్రాథమిక వివరాల ఆధారంగా అధికారులు గురువారం ఆసుపత్రి ఆవరణలో తనిఖీలు చేపట్టారు. నిమ్స్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ చేరుకున్న ఏసీబీ బృందం, అక్కడ కీలక రికార్డులను నిశితంగా పరిశీలిస్తోంది. ఆసుపత్రి నిర్వహణ, పలు కాంట్రాక్టుల కేటాయింపులు, అంతర్గత వ్యవహారాల్లో జరిగాయని భావిస్తున్న అక్రమాలపై అధికారులు లోతుగా విచారణ జరుపుతున్నారు.

ప్రతి నెలా 50 లక్షల లంచాలు

ఆసుపత్రి పరిధిలోని క్యాంటీన్లతో పాటు మెడికల్ స్టోర్ల నిర్వాహకుల నుంచి ప్రతి నెలా పెద్ద ఎత్తున లంచాలు వసూలు చేస్తున్నట్లు ఏసీబీ ప్రాథమిక విచారణలో తేలింది. దాదాపు 50 లక్షల రూపాయల వరకు లంచాల రూపంలో కీలక స్థానాల్లో ఉన్న కొంతమంది

Anti Corruption Bureau
Government of Telangana

అధికారులకు చేరుతున్నట్లు తెలుస్తోంది. రోగులకు, వారి సహాయకులకు సేవలు అందించాల్సిన క్యాంటీన్లు, మెడికల్ స్టోర్ల నుంచి ఈ స్థాయిలో అక్రమంగా డబ్బులు వసూలు చేయడం అధికారులను సైతం విస్మయానికి గురిచేసింది.

ఏకకాలంలో మూడంచెల సోదాలు

ఈ తనిఖీల్లో కేవలం ఏసీబీ మాత్రమే కాకుండా ఇతర ప్రభుత్వ విభాగాలు కూడా భాగస్వామ్యమయ్యాయి. ఏకకాలంలో ఏసీబీ, ఫుడ్ సేఫ్టీ, డ్రగ్ కంట్రోల్ విభాగానికి చెందిన అధికారులు సంయుక్తంగా రంగంలోకి దిగి సోదాలు నిర్వహించారు. ఒకవైపు ఏసీబీ అధికారులు అడ్మినిస్ట్రేటివ్ రికార్డులు పరిశీలిస్తుండగా, మరోవైపు నలుగురు సభ్యులతో కూడిన ఏసీబీ అధికారుల బృందం నిమ్స్ క్యాంటీన్‌లో ముమ్మరంగా తనిఖీలు చేపట్టింది. ఫుడ్ సేఫ్టీ అధికారులు క్యాంటీన్ ఆహార ప్రమాణాలను కూడా పరిశీలించారు.

సర్జికల్, మెడికల్ స్టోర్లలో దాడులు

మరొకవైపు, సర్జికల్ స్టోర్‌లో నలుగురు డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల బృందం విస్తృతంగా తనిఖీలు చేపట్టింది. అక్కడ నిల్వ ఉంచిన మందులు, వైద్య పరికరాల నాణ్యత, స్టాక్ రిజిస్టర్లు, సరఫరా నివేదికలను అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని కీలక స్థానాల్లో పనిచేస్తున్న కొంతమంది అధికారులకు మెడికల్ స్టోర్స్, సర్జికల్ స్టోర్స్, క్యాంటీన్ల నుంచి క్రమం తప్పకుండా లంచాలు అందుతున్నట్లు ఆరోపణలు రావడంతో వాటికి సంబంధించిన అన్ని ఆధారాలను, కీలక రికార్డులను అధికారులు స్వాధీనం చేసుకుంటున్నారు.

ఆసుపత్రి వర్గాల్లో వణుకు...

ప్రభుత్వ ఆసుపత్రుల్లో కీలక బాధ్యతల్లో ఉంటూ కాంట్రాక్టర్లు, స్టోర్ నిర్వాహకుల నుంచి లంచాలు తీసుకోవడంపై సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది. ఏసీబీ, డ్రగ్ కంట్రోల్, ఫుడ్ సేఫ్టీ అధికారుల ఏకకాల దాడులతో నిమ్స్‌లోని అవినీతి అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. స్వాధీనం చేసుకున్న రికార్డుల ఆధారంగా రాబోయే రోజుల్లో లంచాల బాగోతంలో ప్రమేయం ఉన్న మరికొందరు అధికారులపై కఠిన చర్యలు తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

టాప్ 10 అధికారుల పాత్ర ఎంత?

నిమ్స్ ఆసుపత్రిలో కీలకమైన హెచ్‌ఓడీలు, వివిధ ముఖ్యమైన విభాగాలను పర్యవేక్షించే కొందరు వైద్య అధికారుల పాత్రపై తీవ్రమైన అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆసుపత్రిలో ఏ చిన్న పని

జరగాలన్నా వీరు చక్రం తిప్పుతారనే ప్రచారం ఉంది. ఈ అక్రమాల పరంపరలో నిమ్స్ ఉన్నత స్థానాల్లో ఉన్న టాప్ 10 అధికారులలో కొందరి పాత్ర కూడా ఉందనే చర్చ గట్టిగా నడుస్తోంది. వారి అండదండలు లేనిదే ఇంత పెద్ద స్థాయిలో అవినీతి జరిగే అవకాశమే లేదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. కీలక స్థానాల్లో కూర్చుని వ్యవస్థను శాసిస్తున్న ఈ పెద్దలు, తమ పదవులను అడ్డం పెట్టుకుని కోట్ల రూపాయలకు పడగలెత్తారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఎస్సీ వర్గీకరణకు కొత్త రూల్స్

అమలు నిబంధనలు కఠినతరం

తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలుపై అధికారుల్లో నెలకొన్న సందిగ్ధతకు ప్రభుత్వం తెరదించింది. చట్టాలు, జీవోలు ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు న్యాయం ఆలస్యం కావడంపై సర్కార్ తీవ్రంగా స్పందించింది. ఎస్సీ వర్గాల రిజర్వేషన్లు పక్కాగా, పారదర్శకంగా అమలు కావాలనే లక్ష్యంతో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ 1828 నంబరుతో కీలకమైన మెమోను విడుదల చేసింది. చట్టం ఏ ఉద్దేశంతోనైతే రూపొందిందో, అదే స్ఫూర్తితో క్షేత్రస్థాయిలో అమలు జరగాలని స్పష్టం చేసింది. - సహనం వందే, హైదరాబాద్

- హెచ్చరించిన తెలంగాణ ప్రభుత్వం
- వర్గీకరణ ఆదేశాలు... మెమో జారీ
- ప్రమోషన్లు, నియామకాల్లో అమలు
- అధికారులకు, కలెక్టర్లకు సూచనలు


GOVERNMENT OF TELANGANA
SCHEDULED CASTES DEVELOPMENT (POAA2) DEPARTMENT

Memo.No.1878/SCD(POAA2)/2025 Dated : 26.10.2026

Sub : SCDD - SC Categorization- Rationalization of reservations to Scheduled Castes by way of sub-classification in the State to ensure their unified and uniform progress in the society and matters connected with strict implementation of Act in true spirit – Reiterate the earlier instructions – Regarding.

Ref : 1.Act No.15 of 2025.
2.G.O.Ms.No.9, SCD (POAA2) Department, dated :14.04.2025.
3.G.O.Ms.No.10, SCD (POAA2) Department, dated : 14.04.2025.
4.G.O.Ms.No.90, G.A. (Ser.D) Department, dated : 14.04.2025.
5.Govt. Memo No.1762/SCD/POAA2/2025, dated : 25.11.2025.
6.From the Hon'ble Minister for SCD, TW & Empowerment of PwDs, Senior Citizens and Transgender Persons, Government of Telangana, Secretariat, Hyderabad, Letter No.507/SC, ST & E(PoD)/2026, dated: 30.03.2026 received through CS Note No.4287/CSP/2026.
7.From the Chairman, Madiga Employees' Coordination Committee, Representation, dt:31.03.2026.

&&&

1. It has been brought to the notice of the Government that, there is ambiguity in certain Governmental Departments/Heads of the Department/District Collectors in implementing the Act No.15 of 2025 and Rules thereon, regarding the Rationalization of Reservations to Scheduled Castes by way of Sub-Classification issued by the Government vide references 1st to 4th cited.

2. Further, certain SC Associations/Madiga Employees Coordination Committee have requested the Government to issue clear instructions on implementation of Rule of Reservation in all admissions, all recruitments and in all promotions of the Government of Telangana.

3. In this regard, instructions were issued in the reference 5th cited, to all the Government Departments/Heads of the Departments/District Collectors of Telangana State to follow and implement the said Act and G.Os. scrupulously without any deviation and it is informed that the said guidelines are applicable to public appointments/promotions and seats for admissions into Educational Institutions. However, certain representations have been received stating that the aforesaid orders/guidelines/instructions are not being followed in case of promotions in respect of SC Categorization.

4. Therefore, the orders issued in the reference 5th cited are reiterated and all the Government Departments/Corporations/Universities/PSUs and other Autonomous Bodies etc. are requested to strictly adhere to the aforesaid orders/guidelines and instructions in all cases of appointments/appointment by transfer/promotions and seats for admissions into Educational Institutions without any deviation.

VIZIENDRA BOYI
SECRETARY TO GOVERNMENT

To
All the Departments of Dr. B.R. Ambedkar Telangana Secretariat.
Hyderabad-They are requested to communicate the same to the HODs under their administrative control.
The Commissioner, SCDD, TQ, Hyderabad.
The Secretary, TGSWREIS, Hyderabad.
The VC & MD, TGSCCDC Ltd. Hyderabad.
All the Collectors & District Magistrates in the Telangana State.
Copy to:
The G.A.(Ser.D) Department.(They are requested to issue necessary instructions in this regard.)
The PS to DGO to the Hon'ble CM.
The PS to Chief Secretary.
The OSD to Hon'ble Minister for SCDD.
The PS to Secretary to Government, SCDD,.
Prof. Gantiakindi Kaseem, Chairman,
Madiga employees Coordination Committee
1-2-92, Vaishnavi Smart Apt
Street-2, Kalabyranagar, Habsiguda, Hyderabad-500007.
Sc/Sf.

// FORWARDED :: BY ORDER //
SECTION OFFICER

ఈ వర్గీకరణ నిర్ణయం వెనుక బలమైన చట్టపరమైన పునాది ఉంది. 2025లో వచ్చిన యాక్ట్ దీనికి ప్రధాన ఆధారంగా నిలవగా, ఎస్సీ అభివృద్ధి శాఖ జారీ చేసిన జీవో నంబర్ 9, జీవో నంబర్ 10లు అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నాయి. వీటితో పాటు సాధారణ పరిపాలనా శాఖ ఇచ్చిన జీవో నంబర్ 99,గత ఏడాది నవంబర్ 25న వచ్చిన మెమో నంబర్ 1762 వర్గీకరణకు చట్టబద్ధమైన రక్షణను అందిస్తున్నాయి. వర్గీకరణను ఎలా అమలు చేయాలో ఈ ఉత్తర్వులన్నీ పక్కాగా నిర్దేశిస్తున్నాయి.

వరుస విజ్ఞప్తులు... ప్రభుత్వ స్పందన

వర్గీకరణ అమలులో జరుగుతున్న ఆలస్యంపై మార్చి నెలలో వరుస విజ్ఞప్తులు వచ్చాయి. ఎస్సీ సంక్షేమం, గిరిజన అభివృద్ధి, దివ్యాంగుల శాఖ మంత్రుల నుంచి సచివాలయ సీఎస్ ఆఫీస్‌కు మార్చి 30న ఒక లేఖ వచ్చింది. అలాగే మార్చి 31న మాదిగ ఎంప్లాయీస్ కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ కూడా సీఎస్‌కు వినతిపత్రం అందజేశారు. అధికారులకు ఉన్న అనుమానాలను నివృత్తి చేసి, స్పష్టత ఇచ్చేందుకు ప్రభుత్వం తక్షణమే స్పందించి ఈ తాజా మెమోను జారీ చేయాల్సి వచ్చింది.

అధికారుల అస్పష్టత... ప్రమోషన్లలో ఆలస్యం

వివిధ శాఖల అధికారులు, జిల్లా కలెక్టర్ల మధ్య అమలు విషయంలో కొంత గందరగోళం నెలకొంది. 2025 నాటి యాక్ట్ 13 నిబంధనల ప్రకారం ఎస్సీ ఉపకులాల వర్గీకరణను ఏ విధంగా వర్తింపజేయాలో స్పష్టత లేక అధికారులు రకరకాల అభిప్రాయాలతో ఉండిపోయారు. దీనివల్ల ఉద్యోగాలు, ప్రమోషన్లలో వర్గీకరణ అమలు ఆలస్యమవుతూ వచ్చింది. ఈ క్రమంలో మాదిగ ఉద్యోగుల సంఘం, ఇతర ఎస్సీ సంఘాలు ప్రభుత్వ దృష్టికి తమ ఆవేదనను తీసుకెళ్లాయి. అన్ని నియామకాలు, ప్రమోషన్లు, విద్యా సంస్థల్లోని అడ్మిషన్లలో వర్గీకరణను పక్కాగా వర్తింపజేయాలని కోరాయి.

కఠిన ఆదేశాలు... బాధ్యులపై చర్యలు

ఈ విజ్ఞప్తులను క్షుణ్ణంగా పరిశీలించిన ప్రభుత్వం, గతంలో ఇచ్చిన ఐదో రిఫరెన్స్ మెమోను పునరుద్ఘాటిస్తూ ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖలు, హెచ్‌వోడీలు, జిల్లా కలెక్టర్లకు ఈ ఆదేశాలు వెళ్లాయి. చట్టంలో, జీవోల్లో ఏముందో దాన్ని తప్పకుండా పాటించాలని, నిబంధనలు అతిక్రమిస్తే ఊరుకునేది లేదని ప్రభుత్వం హెచ్చరించింది. ముఖ్యంగా ఉద్యోగోన్నతులు, కొత్త నియామకాలు, విద్యా సంస్థల్లో సీట్ల కేటాయింపులో ఈ రూల్స్ కచ్చితంగా అమలు కావాలని స్పష్టం చేసింది.

కార్పొరేషన్లు, వర్సిటీలకూ వర్తింపు

ప్రభుత్వ శాఖలతో పాటు కార్పొరేషన్లు, యూనివర్సిటీలు, స్వయంప్రతిపత్తి కలిగిన అన్ని సంస్థలు కూడా ఈ ఉత్తర్వులను కచ్చితంగా పాటించాలి. బదిలీల ద్వారా ఇచ్చే ఉద్యోగాలు లేదా ప్రమోషన్లలో కూడా ఎలాంటి మినహాయింపులు ఉండవు. ఈ ముఖ్యమైన మెమోపై ముఖ్య కార్యదర్శి విజేంద్ర బోయి అధికారికంగా సంతకం చేశారు. సచివాలయ పరిధిలోని కార్యదర్శులకు, ఎస్సీ అభివృద్ధి శాఖ కమిషనర్, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ సొసైటీ కార్యదర్శి, టీజీఎస్‌సీసీడీసీ లిమిటెడ్ ఎండీతో పాటు అందరూ కలెక్టర్లకు ఈ సమాచారం పంపారు.

పోరాడితే పొట్ట కూటిపై దెబ్బ

నిరసనల్లో పాల్గొంటే ఉద్యోగం ఇవ్వరు

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలకు సంబంధించి ఒక సంచలన నిర్ణయం వెలువడింది. ఉద్యోగాలను ఆశించే అభ్యర్థుల విషయంలో ప్రభుత్వం కఠిన నిబంధనలను అమలు చేయాలని నిర్ణయించింది. కేవలం విద్యార్హతలు ఉంటే సరిపోదని, గత చరిత్ర కూడా మంచిగా ఉండాలని స్పష్టం చేసింది. ముఖ్యంగా అసాంఘిక శక్తులు ప్రభుత్వ వ్యవస్థల్లోకి ప్రవేశించకుండా నిరోధించడానికే ఈ నిబంధనలు తీసుకువచ్చినట్లు తెలుస్తోంది.
- సహనం వందే, ఉత్తరప్రదేశ్

- పోలీసుల దర్యాప్తే ఉద్యోగ అర్హతకు ఆధారం
- ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ సంచలన నిర్ణయం

రాష్ట్రంలో హింసాత్మక నిరసనల్లో పాల్గొనేవారికి, తీవ్రమైన నేర చరిత్ర ఉన్న వ్యక్తులకు ప్రభుత్వ ఉద్యోగాలు దక్కకుండా కఠినమైన అడ్డుకట్ట వేయనున్నారు. నిరసనల పేరుతో హింసకు పాల్పడేవారు, తీవ్ర నేరాల్లో భాగస్వామ్యం ఉన్నవారు ఇకపై ప్రభుత్వ కొలువులను ఆశించే అవకాశమే ఉండదు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఏ ఒక్కరు కూడా ప్రభుత్వ యంత్రాంగంలో భాగం కాకూడదనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీనివల్ల ఉద్యోగాల పవిత్రత పెరుగుతుందని అధికారులు భావిస్తున్నారు.

పరీక్షల రాకెట్లకు అడ్డుకట్ట

యువత భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న పేపర్ లీకులు, పరీక్షల రాకెట్ల వంటి అక్రమాలకు పాల్పడే వారిని కూడా ఈ జాబితాలో చేర్చారు. ఇలాంటి మోసాలకు పాల్పడే అభ్యర్థులను ఉద్యోగాలకు పూర్తిగా అనర్హులుగా ప్రకటించనున్నారు. పరీక్షల పవిత్రతను కాపాడటానికి, నిజాయితీగా కష్టపడే విద్యార్థులకు న్యాయం చేయడానికి ఈ చర్య అత్యంత కీలకమైనదిగా నిలవనుంది.

అత్యాచారాలు, హత్య కేసులు

అత్యాచారాలు, హత్య వంటి తీవ్రమైన నేరాల్లో ప్రమేయం ఉన్నవారు లేదా అభియోగాలు ఎదుర్కొంటూ దోషులుగా తేలిన వ్యక్తులు ప్రభుత్వ ఉద్యోగానికి పూర్తిగా అనర్హులవుతారు. అభ్యర్థుల నేపథ్యాన్ని సరిచూసే ప్రక్రియను కఠినతరం చేస్తూ పోలీసులు నేరుగా రంగంలోకి దిగనున్నారు. అభ్యర్థుల సొంత జిల్లాలు, గ్రామాలు, వారు నివసించే ప్రాంతాలలో క్షుణ్ణంగా దర్యాప్తు జరుపుతారు. స్థానికంగా వారిపై ఏవైనా కేసులు ఉన్నాయా అనే కోణంలో విచారణ చేపడతారు. ఈ నిఘా ద్వారా నిజాలు బయటపడి, తప్పులు జరగకుండా నివారించవచ్చని భావిస్తున్నారు.

భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం

ఈ కొత్త నిబంధనల అమలు ద్వారా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తిగా మారిపోనుంది. ఒకవైపు ప్రభుత్వ వ్యవస్థల్లోకి నేరస్థులు ప్రవేశించకుండా నిరోధించడంలో ఈ నిర్ణయం ప్రభావవంతంగా పనిచేస్తుంది. అదే సమయంలో, తమ హక్కుల కోసం పోరాడే యువతను కూడా నేరస్తులుగా పరిగణించి ఉద్యోగాలకు అనర్హులుగా చేసే ప్రమాదం ఉందనే ఆందోళన కూడా వ్యక్తమవుతోంది.